పత్రికాప్రకటన కాకినాడ, 22.1.2019

కాకినాడ శిశుగృహ సంరక్షణలో ఉన్న ఇరువురు బాలికా శిశువులను కారా నిబంధనల కనుగుణంగా దత్తత స్వీకరణకు ధరఖాస్తు చేసుకున్న దంపతులకు మంగళవారం ఉదయం కలెక్టరేట్ కోర్టుహాలు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సమక్షంలో దత్తతకు అప్పగించారు.

2017 జూన్ 12న కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ఎన్ఐసియులో వదిలివెళ్లిన ఆడశిశువును చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు కాకినాడలోని శిశు గృహం సంరక్షణలో చేర్చడం జరిగింది. ఈ శిశువు కొరకు బయోలాజికల్ తల్లిదండ్రులు తగిన ధృవీకరణలతో క్లెయమ్ చేయాలని ప్రతికాముఖంగా ప్రకటన జారీ చేయగా ఎవరి నుండి క్లెయిమ్ దాఖలు కాలేదు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఈ బాలికకు అరుణ పేరున నామకరణం చేసి 2017 సెప్టెంబర్ 1న చట్టప్రకారం దత్తత అప్పగించేందుకు బాలిక వివరాలను కారా వెబ్ సైట్‌లో ప్రకటించడంజరిగింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, గ్రాండ్ ఫోర్క్స్ ఎఎఫ్‌బి నార్త్ డకోటా నివాసులైన జాషువా ఓబోల్జ్, ఎమి ఓబోల్జ్ దంపతులు అరుణను దత్తత స్వీకరించేందుకు ధరఖాస్తు చేసుకోగా అర్హతల పరిశీలించి న్యాయస్థానం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు సంవత్సరం 9 నెలలు వయస్సు కలిగిన బాలిక అరుణను చట్టప్రకారం మంళవారం ఓబోల్జ్ దంపతులకుదత్తత అప్పగించారు. దత్తత తల్లి దండ్రులు తమ బిడ్డకు లిడియా అరుణ ఓబోల్జ్ గా పేరు పెట్టున్నారు.

అలాగే 2018 సెప్టెంబరు 30వ తేదీన ముమ్మిడివరం, ప్రకాష్ కాంప్లెక్స్ సమీపంలోని విష్ణాలయం వద్ద 15 రోజులు వయస్సు కలిగిన ఆడ శిశువును గుర్తుతెలియని వ్యక్తులు విడిచి వెళ్లారు. సిడబ్ల్యూసి ఆదేశాల మేరకు ఈ శిశువుకు సంజన అని నామకరణం చేసి కాకినాడ శిశు గృహం సంరక్షణలో ఉంచి బయోలాజికల్ తల్లిదండ్రులు తగిన ధృవీకరణలతో కెయిమ్ చేయాలని పత్రికాముఖంగా కోరినప్పటికీ కెయిమ్ చేసేందుకు ఎవరూ రాలేదు. దీనితో 7.12.2018న చట్టబద్ధమైన దత్తత అప్పగించేందుకు కారా వెబ్‌సైట్‌లో సంజన వివరాలను ప్రకటించారు. దత్తత స్వీకరణకు చట్టపరమైన అన్ని అర్హతలు పూర్తి చేసిన తమిళనాడు, చెన్నై నివాసులు జి.నటరాజు, విష్ణు ప్రియ దంపతులకు సంజన ను దత్తత అప్పగించారు.

ఈ సందర్భంగా బిడ్డలను దత్తత చేపట్టిన దంపతులను జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అభినందనలు తెలియజేశారు. వారి సంరక్షణలో చిన్నారులు ఇరువురికీ మంచి భవితను అందించాలని కోరారు. జాషువా ఓబోల్జ్, ఎమి ఓబోల్జ్ దంపతులు, జి.నటరాజు, విష్ణు ప్రియ దంపతులు బిడ్డలను దత్తత పొందినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇందుకు సహకరించిన అధికారులకు ధన్యావాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, ఐసిడిఎస్ పిడి సుఖజీవన్‌బాబు, ఎపిడి పి.మణెమ్మ, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసరు సిహెచ్.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)